This Question Paper contains 7 Printed Pages.

**907**

# TELUGU, Paper-I **03T**

(First Language)

(Composite Course)

Time : 3 Hours 15 Min.] [Maximum Marks : 70

సూచనలు :

1. విద్యార్థులు అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.
2. ప్రశ్నపత్రాన్ని విద్యార్థులు చదువుకోవడానికి **15** ని॥ల సమయం, సమాధానాలు రాయడానికి **3** గం.ల సమయం కేటాయించబడింది.
3. 'I. భాషాంశాలకు' అనే భాగంలోని **అతిలఘు** సమాధాన ప్రశ్నలకు, బహుళైచ్ఛిక ప్రశ్నలకు మరియు **సొంత** వాక్యాలకు సంబంధించిన జవాబులను ప్రధాన సమాధాన పత్రంలోనే (Main Answer Book) రాయాలి.
4. భాషాంశాలకు సంబంధించిన జవాబులను **ఒకేచోట,** వరుస క్రమంలో రాయాలి.
5. సమాధానములన్నీ స్పష్టంగాను, సరళ వ్యావహారిక భాష లోను ఉండేటట్లుగా రాయాలి.

---

I. భాషాంశాలు (పదజాలం – వ్యాకరణాంశాలు) : (12 మార్కులు)

1. క్రింది **అతిలఘు** ప్రశ్నలకు, అడిగిన విధంగా జవాబులు రాయండి. 8 × 1 = 8

(అ) దేశము యొక్క <u>ఘనత</u> అపూర్వము. (గీత గీసిన పదానికి అర్థం రాయండి.)

(ఆ) పతిని సేవించుటయే వ్రతముగా కలది. (అనే వ్యుత్పత్త్యర్థం గల పదం రాయండి.)

(ఇ) <u>మిన్ను</u> విరిగి పడింది. (గీత గీసిన పదానికి రెండు పర్యాయ పదాలు రాయండి.)

(ఈ) భగవంతుని <u>చరణం</u> మనకు రక్ష. (గీత గీసిన పదానికి రెండు నానార్థ పదాలు రాయండి.)

(ఉ) పెద్దలపట్ల <u>గౌరవం</u> చూపాలి. (గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి.)

P.T.O.

III. వ్యక్తీకరణ – సృజనాత్మకత :

(38 మార్కులు)

(అ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలు మించకుండా **లఘు** సమాధానాలు రాయండి.

**9 × 2 = 18**

8. 'మాణిక్యవీణ' పాఠ్యభాగ రచయిత విద్వాన్ విశ్వం గురించి రాయండి.

9. 'శతకం' అనే ప్రక్రియను వివరించండి.

10. బోయిభీమన్న గారిని గురించి వివరించండి.

11. 'పీఠిక' అనే ప్రక్రియను వివరించండి.

12. 'కాలం చాలా విలువైనది' - ఎందుకు ?

13. "గోరంత దీపాలు" పాఠ్య భాగం ద్వారా మీరు గ్రహించిన ఐదు విషయాలు రాయండి.

14. శ్రీరాముని పాత్ర స్వభావం గురించి రాయండి.

15. "నీ చేతిలో చావడం కంటే శ్రీరాముడి చేతిలో చావడం నయం." అనే మారీచుని మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?

16. అంగద రాయబార విశేషాలను గురించి రాయండి.

(ఆ) క్రింద ప్రశ్నలకు పది వాక్యాలు మించకుండా **వ్యాసరూప** సమాధానాలు వ్రాయండి.

**4 × 5 = 20**

17. 'మాతృభావన' పాఠ్యభాగం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని అతని గుణగణాలను గురించి రాయండి.

**(లేదా)**

'శతక మధురిమ' పాఠ్యభాగం ఆధారంగా సజ్జనుని లక్షణాలను గురించి రాయండి.

3. క్రింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి. 2 × 1 = 2

(అ) సాన్నిధ్యం

(ఆ) తునాతునకలు

II. అవగాహన – ప్రతిస్పందన : (20 మార్కులు)

4. క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి. 5 × 1 = 5

తన దేశంబు స్వభాష నైజమతమున్ అన్మత్సదా చారముల్

తన దేహాత్మల నెత్తెఱంగున సదా తానట్లు ప్రేమించి, త

ద్ఘనతా వాప్తికి సాధనంబులగు సత్కార్యమ్ములన్ జేయఁగా

నను వౌ బుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా ! భక్త చింతామణీ !

(లేదా)

మా సర్దారుడు తొందరన్‌బడి యసన్మార్గంబునన్ బోయె, నీ

దోసంబున్ గని నొచ్చుకోకు నినుఁ జేర్తున్ నీ గృహం బిప్పుడే,

నా సైన్యంబును తోడుగాఁ బనిచెదన్, నా తల్లిగాఁ దోడుగా

దోసిళ్ళన్ నడిపింతు నీ కనుల యందున్ దాల్మి సారింపుమీ !

5. క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 5 × 1 = 5

ఆత్మశుద్ధి లేని యాచారమదియేల ?

భాండశుద్ధి లేని పాకమేల

చిత్తశుద్ధి లేని శివపూజ లేలరా

విశ్వదాభిరామ ! వినురవేమ !

ప్రశ్నలు :

(అ) ఆచారమునకు ఏది అవసరము ?

(ఆ) పాకమునకు ఏది అవసరము ?

(ఇ) శివ పూజకు ఏది అవసరము ?

(ఈ) ఈ పద్యంలోని మకుటం ఏది ?

(ఉ) ఈ పద్యం ఏ శతకం లోనిది ?

6. క్రింది **అపరిచిత** గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 × 1 = 5

మన తెలుగు సాహిత్యానికి వేయి సంవత్సరాల ఘనచరిత్ర ఉంది. "దేశభాషలందు తెలుగు లెస్స" అని శ్రీకృష్ణదేవరాయలు ఘనంగా చాటిచెప్పాడు. ఆదికవి నన్నయ మొదలు ఈనాటి వరకు ఎందరో మహాకవులు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. కవిత్రయం మహాభారతాన్ని తెలుగులో అనువదించారు. శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాషకు పట్టం గట్టాడు. తిక్కన మహాకవి ఉభయకవిమిత్రుడిగా కీర్తిపొందాడు. కవిసార్వభౌముడిగా కీర్తి పొందిన శ్రీనాథుడు కనకాభిషేక గౌరవాన్ని పొందాడు.

అభ్యుదయ కవిత్వానికి మహాకవి శ్రీ.శ్రీ. శ్రీకారం చుట్టారు. గురజాడ సంఘ సంస్కరణ దిశగా రచనలు చేశారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి భావకవిత్వపు అందాలను మనకు అందించాడు. కందుకూరి సాహిత్యంలో వివిధ ప్రక్రియలకు నాంది పలికాడు. మనమంతా తెలుగు భాషా పరిరక్షణకు కృషి చేయాలి.

ప్రశ్నలు :

(అ) "దేశభాషలందు తెలుగు లెస్స" అని చాటి చెప్పింది ఎవరు ?

(ఆ) కవిత్రయం దేనిని తెలుగులోకి అనువదించారు ?

(ఇ) ఉభయకవి మిత్రుడిగా కీర్తి పొందినది ఎవరు ?

(ఈ) అభ్యుదయ కవిత్వానికి శ్రీకారం చుట్టినది ఎవరు ?

(ఉ) దేవులపల్లి కృష్ణశాస్త్రి ఏ కవిత్వపు అందాలను మనకు అందించారు ?

7. క్రింది వాక్యాలను చదవండి. కథానుగుణంగా ఆ వాక్యాలు ఏ కాండకు సంబంధించినవో గుర్తించి, ఆ కాండల పేర్లను రాయండి. 5 × 1 = 5

(అ) బాలురైన రామలక్ష్మణులు విశ్వామిత్రుని యాగాన్ని రక్షించారు.

(ఆ) శ్రీరాముడు యుద్ధ రంగంలో రావణుని సంహరించాడు.

(ఇ) హనుమంతుడు సముద్రాన్ని దాటి సుందరమైన లంకను దర్శించాడు.

(ఈ) కిష్కింధలో వాలి సుగ్రీవుల మధ్య సమరం భీకరంగా జరిగింది.

(ఉ) దశరథుడు పుత్రశోకంతో అయోధ్యలో మరణించాడు.

III. వ్యక్తీకరణ – సృజనాత్మకత : (38 మార్కులు)

(అ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలు మించకుండా **లఘు** సమాధానాలు రాయండి.

$9 \times 2 = 18$

8. 'మాణిక్యవీణ' పాఠ్యభాగ రచయిత విద్వాన్ విశ్వం గురించి రాయండి.

9. 'శతకం' అనే ప్రక్రియను వివరించండి.

10. బోయిభీమన్న గారిని గురించి వివరించండి.

11. 'పీఠిక' అనే ప్రక్రియను వివరించండి.

12. 'కాలం చాలా విలువైనది' - ఎందుకు ?

13. "గోరంత దీపాలు" పాఠ్య భాగం ద్వారా మీరు గ్రహించిన ఐదు విషయాలు రాయండి.

14. శ్రీరాముని పాత్ర స్వభావం గురించి రాయండి.

15. "నీ చేతిలో చావడం కంటే శ్రీరాముడి చేతిలో చావడం నయం." అనే మారీచుని మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?

16. అంగద రాయబార విశేషాలను గురించి రాయండి.

(ఆ) క్రింద ప్రశ్నలకు పది వాక్యాలు మించకుండా **వ్యాసరూప** సమాధానాలు వ్రాయండి.

$4 \times 5 = 20$

17. 'మాతృభావన' పాఠ్యభాగం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని అతని గుణగణాలను గురించి రాయండి.

**(లేదా)**

'శతక మధురిమ' పాఠ్యభాగం ఆధారంగా సజ్జనుని లక్షణాలను గురించి రాయండి.

18. చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను వివరించండి.

(లేదా)

"పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" దీన్ని సమర్థిస్తూ రాయండి.

19. శ్రీమద్రామాయణ రచనలో వాల్మీకి మహర్షికి ప్రేరణ కల్గించిన అంశాలను వివరించండి.

(లేదా)

వాలి సుగ్రీవుల వైరానికి గల కారణాలను వివరించండి.

20. పల్లెల గొప్పదనాన్ని, అక్కడి ప్రజల అనుబంధాలను ప్రశంసిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

మీ పాఠశాల వార్షికోత్సవానికి ఒక ప్రముఖ స్త్రీవాద రచయిత్రి వస్తున్నారు. వారిని మీరు ఏమి ప్రశ్నించదలచుకున్నారో ఆ ప్రశ్నల జాబితా రాయండి.

---

18. చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను వివరించండి.

(లేదా)

"పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" దీన్ని సమర్థిస్తూ రాయండి.

19. శ్రీమద్రామాయణ రచనలో వాల్మీకి మహర్షికి ప్రేరణ కల్గించిన అంశాలను వివరించండి.

(లేదా)

వాలి సుగ్రీవుల వైరానికి గల కారణాలను వివరించండి.

20. పల్లెల గొప్పదనాన్ని, అక్కడి ప్రజల అనుబంధాలను ప్రశంసిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

మీ పాఠశాల వార్షికోత్సవానికి ఒక ప్రముఖ స్త్రీవాద రచయిత్రి వస్తున్నారు. వారిని మీరు ఏమి ప్రశ్నించదలచుకున్నారో ఆ ప్రశ్నల జాబితా రాయండి.

---